విశాలాంధ్ర గుంటూరు జిల్లా

అట్టహాసంగా సుచరిత నామినేషన్

విశాలాంధ్ర-తాడికొండ : వైసీపీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మేకతోటి సుచరిత సోమవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. గుంటూరు నగరంలోని నవభారత నగర్ నుంచి బయలు దేరిన ర్యాలీ గోరంట్ల, లామ్, అడ్డ రోడ్డు మీదగా మండల పరిషత్ కార్యాలయంకు చేరింది. దారి పొడవునా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూరు శాతం నవరత్నాలను అమలు చేసిందని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు తన గెలుపుకు నాంది పలుకుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు చూపిన ఆదరణ మరువలేనన్నారు.

డాక్టర్ దక్షిణామూర్తికి ది ప్రైడ్ ఆఫ్ తెనాలి అవార్డు

విశాలాంధ్ర-తెనాలి : రామకృష్ణ కవి కళాక్షేత్రంలో కళల కాణాచి- తెనాలి, వేదగంగోత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ దక్షిణామూర్తికి ది ప్రైడ్ ఆఫ్ తెనాలి అవార్డును అందజేశారు. అవార్డు ప్రధానోత్సవ సభకు సంస్థ ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు అధ్యక్షత వహించారు. అజో-విజో కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అవార్డు ప్రధాత డాక్టర్ అప్పాజోష్యుల సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యోనారాయణో హరి అనే మాటకు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి ప్రతిరూపం అన్నారు. ఆయనకు ఈ అవార్డు అందించడం, సత్కరించడం సముచితమన్నారు. కళలకాణాచి అధ్యక్షులు బుఝ్ఝా సాయిమాధవ్ మాట్లాడుతూ దక్షిణామూర్తి నా బిడ్డ అంటూ తెనాలి గడ్డ గర్వంగా చెప్పుకోదగ్గ వ్యక్తి అన్నారు. అధ్యక్షత వహించిన చెరుకుమల్లి సింగారావు తన అధ్యక్షోపన్యాసం చేస్తూ లక్షలాది మంది పేదలకు ఉచితవైద్యం అందించిన మహోన్నతుడుగా పేర్కొన్నారు. డాక్టర్ దక్షిణామూర్తికి ది ప్రైడ్ ఆఫ్ తెనాలి అవార్డును అప్పాజోస్యుల సత్యనారాయణ, సాయిమాధవ్ బుఝ్ఝా, రచయిత, పరిశోధకుడు ముత్తేవి రవీంద్రనాథ్, రచయిత డా.కందిమళ్ళ సాంబశివరావు, రచయిత, దర్శకుడు ఎ.కృష్ణేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అనంతరం ది ప్రైడ్ ఆఫ్ తెనాలి నాటకాన్ని ప్రదర్శించారు.

మద్దాళి గిరిధర్‌కు శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నగర పార్టీ అధ్యక్షులుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధరరావు(గిరి) నియమితులయ్యారు. ఈ సందర్భంగా బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న ఆయన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా, జీడీసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు గిరిధర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు గనిక ఝాన్సీ ఆధ్వర్యంలో మహిళా కమిటీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మద్దాళి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నగర అధ్యక్షులు పదవి అప్పగించిన జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానన్నారు.

నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-తాడికొండ : నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా సోమవారం నలుగురు తమ నామినేషన్‌ను ఎన్నికల అధికారి ఎం.గంగరాజుకు అందజేశారు. బహుజన సమాజ్వాస్ పార్టీ అభ్యర్థిగా శృంగారపాటి బాబురావు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా తెనాలి రమేష్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా కొప్పుల దివ్యవాణి, వైసీపీ అభ్యర్థి మేకతోటి సుచరిత నామినేషన్‌ను దాఖలు చేశారు. ఇప్పటివరకు ఆరుగురు నామినేషన్‌ను దాఖలు చేశారు.

ఎస్సారెస్ రెయిన్‌బో స్కూల్ హవా

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక ఎస్సారెస్ రెయిన్‌బో స్కూల్లో పది పరీక్షా ఫలితాలలో 100కు 100 శాతం ఉత్తీర్ణులు అయ్యారని స్కూల్ యాజమాన్యం తెలిపింది. 572 మార్కులతో ఎల్ఆర్ఎస్ఎస్ శృతి, 567 మార్కులతో ఎస్‌కే యాసిన్ కలాం, 549 మార్కులతో కె.రాధాకృష్ణ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర-తెనాలి : విధివిధానాలు సక్రమంగా ఉన్నప్పుడు అన్నిట అగ్రస్థానంలో ఉంటామని ఆర్.ఐ.అప్పాజీ అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో తెనాలి పట్టణంలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. సోమవారం వెలువడిన ఫలితాల్లో హర్షిని 594, నందిత 593, అనన్య 592, రఫా ఫాతిమా 592, చైతన్య సాయి 590 మార్కులతో పట్టణంలో మొదటి స్థానంలో తమ పాఠశాలను నిలిపారని ప్రిన్సిపాల్ మాధురి హర్షం వ్యక్తం చేశారు. పద్మవాణి, రాధి లక్ష్మీపతి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు విద్యార్థులను అభినందించారు.

అక్షయ స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ఎస్ఎస్‌సీ ఫలితాల్లో అక్షయ విశ్వవిద్యాలయం తన ప్రతిభను చాటుకుంది. 500 మార్కులు పైగా 8 మంది విద్యార్థులు సాధించారు. పాఠశాలలో ప్రథమ స్థానంలో 578 మార్కులతో కాసు లలిత రెడ్డి, ద్వితీయ స్థానంలో 564 మార్కులతో ఎం.శ్రీలేఖ, తృతీయ స్థానంలో 537 మార్కులతో ఆలపాటి భాగ్యలక్ష్మి తమ సత్తా చాటుకున్నారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు అక్షయ స్కూల్ యాజమాన్యం సత్కరించారు. స్కూల్ చైర్మన్ వెలగా రాఘవయ్య చౌదరి, స్కూల్ కరెస్పాండెంట్ వెలగా శ్రీవల్లి విద్యార్థులు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎస్ఎస్‌సి-2024 ఫలితాలలో భాష్యం విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. సోమవారం చంద్రమౌళీనగర్ లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం విద్యార్థులు జి.దీపికాశ్రీ 597, కె. వెంకట సాయిభావన 596, వై.షరీనా 596, ఎస్.గాయత్రి 595, కె. లక్ష్మీహంసిని 595, ఎస్.ఆశ్రిత 595 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. 590 ఆ పైగా మార్కులను 90 మంది, 580 ఆ పైగా 588, 570 ఆపైగా 1299, 550 ఆపైగా 2809, 500 ఆ పైగా 5783 మంది విద్యార్థులు సాధించారన్నారు. మ్యాథ్స్‌లో 100కు 100 సాధించిన విద్యార్థులు 1113, 95 ఆ పైగా 3627, 90 ఆ పైగా 5103 మంది మరియు సైన్స్‌లో 100కు 100 సాధించిన విద్యార్థులు 251, 95 ఆ పైగా 2117, 90 ఆ పైగా 4016 మంది అని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావులు అభినందనలు తెలిపారు.

చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ ఏపీకే సొంతం: లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : దేశంలో మరెవరికీ లేని చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ ఏపీకి మాత్రమే సొంతమని, రాబోయే ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించాక బాబు ఇమేజ్‌తో రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువలా తరలివస్తాయని టీడీపీ యువనేత నారా లోకేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం కాజ గ్రామంలో ఏఆర్ హోమ్స్ అపార్ట్‌మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ అనే ఒక యువకుడు మాట్లాడుతూ గత అయిదేళ్లుగా రాష్ట్రానికి చెందిన కంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి, అలా వెళ్లిపోయిన కంపెనీలను తిరిగి రప్పించడానికి మీ వద్ద ఉన్న వ్యూహం ఏమిటని ప్రశ్నించారు. దీనికి నారా లోకేష్ సమాధానమిస్తూ... గత ప్రభుత్వ హయాంలో తాము పెట్టుబడుల కోసం దావోస్ వెళ్లినప్పుడు ఇతర దేశాల ప్రధానులు సైతం చంద్రబాబును గుర్తించి ఆయనతోపాటు మమ్మల్ని కూడా ఎంతో గౌరవించారు. సింగపూర్‌లో చంద్రబాబు పెట్టుబడుల కోసం వెళితే అక్కడి ప్రభుత్వ సహకారంతో ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేసింది. అది చంద్రబాబుకు మాత్రమే దక్కిన అరుదైన గౌరవం. చంద్రబాబు సీఎం అవుతారన్న సంకేతాల నేపథ్యంలో రాష్ట్రానికి రావడానికి ఆసక్తి కనబరుస్తున్న పరిశ్రమల లిస్టు సిద్ధం చేయాల్సిందిగా సీఐఐ ప్రతినిధులకు చెప్పాం. ఇప్పటికే వారు ఆ పనిలో ఉన్నారు. అయితే ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారడం వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో చౌకగా నిరంతర విద్యుత్ అందించాలన్న ఉద్దేశంతో యూనిట్ రూ.2.45కు సౌరవిద్యుత్ సంస్థలతో గత ప్రభుత్వం పీపీఏలు కుదుర్చుకున్నాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక తెలివితక్కువ ముఖ్యమంత్రి జగన్ ఆ ఒప్పందాలను రద్దుచేసి ఓపెన్ మార్కెట్‌లో యూనిట్ రూ.10కి కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఈసారి రాష్ట్రంలో పెట్టుబడుల రాబడికి పకడ్బందీ విధానాలతో సమగ్ర పాలసీ తెస్తామని లోకేష్ చెప్పారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని కోట్లాది యువత భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయని, ప్రజలంతా ఆలోచించి ఓటువేయాల్సి ఉందని అన్నారు.

పది ఫలితాల్లో జైన్ హైస్కూల్ విజయభేరి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో జైన్ హై స్కూల్ విజయభేరి మ్రోగించిందని స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్ను హర్షం వ్యక్తం చేశారు. సోమవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో జైన్ హై స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించి, గత ఏడాది కంటే ఈ ఏడాది అత్యధిక మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు సాధించారని చెప్పారు. స్కూల్ ఫస్ట్‌గా ఎస్‌కే రఫీ 586మార్కులు సాధించగా, 550 కి పైగా మార్కులు 13 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు 30 మంది విద్యార్థులు సాధించి చరిత్ర సృష్టించారని ఆయన చెప్పారు. ఇంతటి అపూర్వమైన విజయానికి కారణమైన విద్యార్థులకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన అభినందించారు. హైస్కూల్ ప్రిన్సిపల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన ప్రజ్ఞ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పదవ తరగతి ఫలితాలలో స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేశారని కరస్పాండెంట్ నాయుడు చక్ర నాగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాజరైన విద్యార్థులలో 11 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా, ముగ్గురు విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించారన్నారు. ఎస్ జాహ్నవి 583, ఏ లహరిప్రియ 579, లక్ష్మీ నారాయణ, శివ మణికంఠ 554 మార్కులు సాధించారని తెలియజేశారు. ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు విజయ ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పదవ తరగతి ఫలితాల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు అఖండ విజయాన్ని సాధించారని పాఠశాల చైర్మన్ డాక్టర్ ఫ్రాన్సిస్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆరోన్ రెడ్డి తెలిపారు. సోమవారం బృందావన్ గార్డెన్స్‌లోని పాఠశాలలో వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి అత్యధిక మార్కులు 592. పిదప 580 పైన 35 మంది, 570 పైన 96 మంది, 560 పైన 155 మంది, 550 పైన 243 మంది, 540 పైన 314 మంది, 530 పైన 386 మంది, 520 పైన 450 మంది, 510పైన 518 మంది, 500 పైన 567 మంది, 500 లోపు 600 మంది విద్యార్థులు విజయం సాధించారు. 1167 మంది విద్యార్థులకు గాను మ్యాథ్స్‌లో 91 మంది, తెలుగులో 32 మంది, సోషల్లో 24 మంది, సైన్స్‌లో 17 మంది, హిందీలో 9 మంది 100కి 100 మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్స్ విజయభాస్కర్ రెడ్డి, జోసఫ్ రెడ్డి, ప్రిన్సిపాల్ అమీనా బేగం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

తూర్పులో 6 మంది అభ్యర్థుల నామినేషన్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సోమవారం గుంటూరు తూర్పు నియోజకవర్గానికి 6 మంది 11 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని నగర కమిషనర్, తూర్పు నియోజికవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. ఇండిపెండెంట్‌లుగా సయ్యద్ జావేద్, షేక్ ముంతాజ్, మహ్మద్ రఫీ, మహ్మద్ నజీర్ (తెలుగుదేశం 2 సెట్లు), షేక్ అల్తాఫ్ హుస్సేన్, ఇండియన్ లీగల్ ముస్లిం పార్టీ (4 సెట్లు), షేక్ మస్తాన్ వలి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (2 సెట్లు) నామినేషన్ పత్రాలను కమిషనర్‌కి అందించారు.

బాసర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించిన ఎస్.ఎస్.సి-2023 ఫలితాలలో గుంటూరు బాసర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినీవిద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని బాసర విద్యాసంస్థల చైర్మన్ సాదినేని మురళీమోహన్ రావు తెలిపారు. సోమవారం స్థానిక సాయిబాబ రోడ్డు నందు గల బాసర కాన్సెప్ట్ స్కూల్ మెయిన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మురళీమోహన్ రావు మాట్లాడుతూ అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. పి శృతి 600 మార్పులకు గాను 595 మార్కులు, పి.పావని లత 587, పి.నేహశ్రీ 583, కె.రాగ సుధా 579, పి.ఐశ్వర్య 576, బి.నీలిమ 576, పి.అనూష, కె.షణ్ముఖ 572, పి.అనూష 567, డి.శ్రీలేఖ 566, కె.గాయత్రి 566, ఐ.ప్రణవ్ హర్ష 564, వి.హర్షవర్ధన్ 556 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి చైర్మన్ మురళిమోహన్ రావు, డైరెక్టర్ సాదినేని రాధా, కె.రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఆఫ్రెయిమ్, కృష్ణ కుమారి తదితరులకు అభినందనలు తెలియజేసారు.

నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు : ఈ నెల 23న పొన్నూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు అంబటి మురళీకృష్ణ తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నంబూరు గ్రామంలో ఉదయం 7: 30గంటలకు భారీ ర్యాలీతో ప్రారంభమై 10:30గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని తాను నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. నన్ను ఆశీర్వదించి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బోరుగడ్డ కాన్వాయ్‌పై దాడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ నాయకులు బోరుగడ్డ అనిల్ కుమార్ కాన్వాయ్‌పై టీడీపీ శ్రేణులు దాడి చేశారని బోరుగడ్డ అనిల్ కుమార్ మీడియాకు తెలియజేశారు. సోమవారం స్థానిక అరండల్ పేటలోని శ్రీ హాస్పిటల్‌లో తన భార్య హెల్త్ చెకప్ నిమిత్తం వెళ్లిన సందర్భంలో అక్కడ కొంత మంది టీడీపీ శ్రేణులు తన కాన్వాయ్‌ను అడ్డగించి దుర్భాషలాడుతూ దాడికి పాల్పడినట్టు అనిల్ కుమార్ తెలియజేశారు. ఈ సంఘటనపై విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి మస్తాన్‌వలి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-గుంటూరు : ఇండియా కూటమి బలపరచిన గుంటూరు తూర్పు నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి సోమ వారం గుంటూరు నగరపాలక సంస్థ కార్యా లయంలో నామినేషన్ దాఖలు చేశారు. తొలుత పాతగుంటూరు నందివెలుగు రోడ్డు లోని మణిహోటల్ సెంటర్ నుంచి భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఉషారాణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ పెమ్మసాని నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-గుంటూరు : పార్లమెంట్ ప్రజలకు కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు సేవ చేస్తానని టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థిగా ఆయన సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ నామినేషన్ విజయవంతం చేసిన జనసేన, బీజేపీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. చంద్రబాబు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో టీడీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారీ ర్యాలీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని అందుకు వారికి క్షమాపణలు చెప్పారు. నా విజయం ఖరారైందని, భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని తెలిపారు. అవినీతికి తావు లేని రాజకీయాలు చేస్తానని అన్నారు.

నామినేషన్‌తోనే గెలుపు ఖాయం

విశాలాంధ్ర-గుంటూరు : నామినేషన్ కార్యక్రమంతోనే గెలుపు ఖాయమని, అత్యధిక మెజార్టీ సాధించటమే లక్ష్యమని టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం బీఆర్ స్టేడియం నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధాలుగా వెనుకపడిపోయిన రాష్టాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని నసీర్ పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘీభావం తెలిపారని అన్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నంబూరు సుభాని, నగర టీడీపీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, పార్టీ నాయకులు భరత్ రెడ్డి, గౌస్, జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, బీజేపీ నాయకులు వనమా నరేంద్ర, కార్పొరేటర్లు పోతురాజు సమతా, యల్లావుల అశోక్, ఖాజా మొహిద్దీన్ చిష్టి, షేక్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన డాక్టర్ సేవకుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థిగా డాక్టర్ టి.సేవకుమార్ సోమవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదవులు..సంపాదన కోసం రాజకీయాల్లోకి లేదన్నారు. భ్రష్టు పట్టిన రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన లక్ష్యమే దిశగా తాను పోటీ చేస్తున్నానన్నారు. పశ్చిమ నియోజకవర్గం ప్రజలు విద్యావంతులు.. విజ్ఞానవంతులని, దీంతో విచక్షణతో ఆలోచించి స్థానికుడైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారన్న ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్ళకూరి సురేందర్‌రెడ్డి, పార్టీ సభ్యులు పి.నిర్మలరాణి జీఎస్ఎస్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే కూటమి లక్ష్యం: పెమ్మసాని

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా టిడిప, బిజెపి, జనసేనా కూటిమి లక్ష్యమని గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖరరావు అన్నారు. సోమవారం రాత్రి ఫిరగిపురం మండలంలోని వేమవరం, సుదురుపాడు, కండ్రిక గ్రామాల్లో పెమమ్సాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుదురుపాడుకు చెందిన పార్టీ సీనియర్ నేత ప్రముఖ కొల్లి శివారెడ్డి ఆధ్వర్యంలో పెమ్మసాని చంద్రశేఖరావు, తాడి కొండ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్‌లను ఘనంగా స్వాగతించి శివారెడ్డి అనుచరులతో భారీ వాహనాలతో సందడి చేసి ప్రచారంలో పాల్గొన్నారు. మన ప్రియతమ నాయకులు ఎంపిని, ఎమ్మెల్యేను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అభ్యర్థులను సన్మానించారు. టిడిపి నాయకులు కొత్తపల్లి కోటేశ్వరావు, మండవ నర్సింహారావు, అప్పారావు, పున్నారెడ్డి, బిజెపి నుంచి గొర్రెపాటి చంద్రశేఖరరావు, బ్రహ్మయ్య, విశ్వనాధుని హరిబాబు, జనసేనా నుంచి తడవర్తి కేశవ, పూర్ణ, అనిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అన్నాబత్తుని రోడ్ షో

విశాలాంధ్ర-తెనాలి : ఎన్నికల ప్రచారంలో భాగంగా తెనాలి వైఎస్సార్ సిపి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ తెనాలిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన సేవలను మరువకూడ దని, ప్రజలు విజ్ఞతతో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీశ్రేణులు, అభిమానులు, ఘనస్వాగతం పలికారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా 'జొన్న' నామినేషన్

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకర్ నామినేషన్ ర్యాలీ వేల మందికిపైగా కమ్యూనిస్టు శ్రేణులతో సోమవారం అట్టహాసంగా జరిగింది. జొన్న శివశంకర్‌ను అనుసరిస్తూ.. డబ్బులు కొట్టుకుంటూ జండాలు చేపట్టి.. వేలాదిగా ప్రజలు మంగళగిరి రోడ్లను ఎరుపెక్కించారు. మంగళగిరి నగరంలోని చిల్లపల్లి నాగేశ్వరరావు కళ్యాణ మండపంలో బహిరంగ సభ అనంతరం నామినేషన్ వేయుటకు కళ్యాణ మండపం నుంచి గౌతమ బుద్ధ రోడ్డు, తెనాలి రోడ్, మిద్దె సెంటర్, మెయిన్ బజార్, గాలిగోపురం మీదగా గౌతమ్ బుద్ధ రోడ్డు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు వేల మందితో భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్న శివశంకర్, సీపీఎం నాయకులు కాంగ్రెస్ నాయకులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, ఎం.రవి, జేవీ రాఘవులు, కమలాకర్, జాలాది జాన్ బాబు, వై.వెంకటేశ్వరరావు, తుడుమెళ్ళ వెంకటయ్య, ఎస్‌కే కరీముల్లా, ఎస్‌కే మదీనా, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి రామాంజనేయులు నామినేషన్

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి బి.రామాంజనేయులు సోమవారం నామినేషన్ పత్రాలను ఆర్‌ఓకు అందజేశారు. గుంటూరు ఏటుకూరు రోడ్ సెంటర్ నుంచి ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ఊరేగింపుతో బయలుదేరారు. ప్రత్తిపాడు చరిత్రలో కనీవిని ఎరుగని జన సంద్రోహంతో ఆయన నామినేషన్ వేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి తెలుగు దేశం అభిమానులు, జనసేన, బీజేపీ నాయకులు ప్రత్తిపాడులో ఆయనకు ఘన స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, టీటీడీ మాజీ డైరెక్టర్ తాడిశెట్టి మురళి, నియోజకవర్గ జనసేన అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, నియోజకవర్గ బీజేపీ అధ్యక్షుడు కన్నా దేవరాజ్, దర్శనపు శ్రీనివాస్, గింజపల్లి శివరామ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే నవరంగ్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

విశాలాంధ్ర-మంగళగిరి : సామాన్యులు చట్టసభలకు వెళ్లాలని, రాజ్యాధికారం చేజిక్కించుకోవటమే నగరంగ్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ అన్నారు. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సోమవారం షేక్ జలీల్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మన ఓట్లు మనమే వేసు కుందాం మనమే పరిపా లన చేసుకుందాం అని జలీల్ పిలుపునిచ్చారు. హిందూ మతోన్మాదంతో, ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ లాంటి మత సంస్థలతో బీజేపీ ప్రచారం చేస్తుందని, దేశ ప్రజలు వారి మాటలు నమ్మటం లేదన్నారు. రాష్ట్రంలో రెండు కుటుంబాలు మాత్రమే ప్రభుత్వ పాలన చేస్తున్నాయని, వీరి అధికారం పోవాలని అన్నారు. బకెట్ గుర్తుకు ఓట్లు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు సయ్యద్ సైదా, రిజ్వాన, భాష తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు షేక్ నాగుల్ షరీఫ్, S/0. షేక్ సుభాని, R/0. రెండొవ లైను, గుజ్జనగుండ్ల, గుంటూరు అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు కోరిటెపాడు గ్రామ సర్వే నం. 249/A నందు 62.0 చ.గ.ల ఆర్.సి.సి దాబా ఇంటి యొక్క లింక్ దస్తావేజు నెం. 595/2006 తేది. 21.01.2006, గుంటూరు S.R.O.ను పోటోస్టాట్ కాపీలు పొందుటకు తీసుకెళ్ళు క్రమములో సల్లపాడు SBIబ్యాంకు దగ్గర్లో తేది. 15.04.2024 న పోగొట్టుకోవడమైనది. మా క్లయింటు సదరు దస్తావేజును ఎంత వెతికినను దొరికియుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన దఖలు దస్తావేజు నం.595/2006 తేది. 21.01.2006 ఎవరికైన దొరికిన యెడల ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోపు నా క్లయింటును వారి మొబైల్ (7036848659) ద్వారా సంప్రదించికాని లేక ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయిన ఇవ్వవలసిందిగా కోరడమైనది.

ఇట్లు : L. శ్రీ హర్ష, అడ్వొకేట్ 3rd line, రైలుపేట, గుంటూరు. 9885839333.

విప్లవోద్యమాల్లోని అందరికి స్ఫూర్తిదాత వీఐ లెనిన్

విశాలాంధ్ర-తెనాలి : ప్రపంచంలో తొలి సోషలిస్టు రాజ్య నిర్మాత, ప్రపంచ ప్రజల శ్రామిక నాయకుడు, గురువు వ్లది మీర్ ఇలిచ్ లెనిన్. ప్రపంచ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని వక్తలు స్మృత్యాంజలి ఘటించారు. సోమవారం గాంధీనగర్ ఇస్కఫ్ హాలులో ఆయన జయంతి ఉత్సవాలను ఇండియన్ సొసైటి ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రండ్ షిప్ (ఇస్కఫ్) ఆధ్వర్యంలో జరిగింది. సభకు తెనాలి డివిజన్ అధ్యక్షులు పి.నారాయణరావు అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ నాయకులు పరచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూమి మీద మానవకళ్యాణానికి బాటలు వేసిన మహనీయుడు లెనిన్ అన్నారు. మనకు ప్రపంచ దృక్పధాన్ని రూపొందించుకునే మార్గాలను చూపారన్నారు. సిద్ధాంతం ఆచరణ రెండింటిని నిర్దిష్ట పరచిన వ్యక్తి లెనిన్ మార్క్స్ ఎంగెల్స్ రచనలను విశ్లేషిస్తూ గత తార్కిక సిద్ధాతం సోషలిజం మన ఆచరణ అన్నారు. ఇ.ఐ.లెనిన్ జన్మదినం ఏప్రిల్ 22వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక జనం వేడుకగా జరుపుకుంటారని చెప్పారు. సోషలిస్టు సమాజ నిర్మాణానికి ప్రతిన బూనతారని వివరించారు. అధ్యక్షత వహించిన నారాయణరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో మార్కిస్ట్ సోషలిస్టు యుగాన్ని ఆరంభించి సోషలిజం సారాన్ని అందించిన ప్రప్రధముడు లెనిన్ అన్నారు. ఇస్కఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాల్లో ముందు వెనుకలుగానైన సోషలిస్టు పందా రావడం ఖాయమని ధృడ విశ్వాసం కలిగించి శ్రామిక జననాయకుడు లెనిన్ అని చెప్పారు. స్వతంత్రం అన్న విప్లవం అన్నా రాజ్యాధికారం చేతులు మారడం కాదని ప్రజల కోసమే రాజ్యం కావాలని ఆ లక్ష్యంతో పనిచేసి చూపించిన మహోన్నతుడు లెనిన్ అన్నారు. ఆయన బాటకోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని చెప్పారు. ఇస్కఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బెజ్జంకి నాగమణి జోహార్లర్పిస్తూ సోషలిస్టు రాజ్యం ఏర్పడిన నాటి నుండి "యుద్ధం మానవ జాతి పట్ల మహానేరమని సకల దేశాల శాంతి సౌహార్దాలే సోషలిస్టు విదేశాంగ నీతి అని ప్రకటించి, ప్రపంచ శాంతి పరిరక్షకునిగా నిలచిన శాంతి సైనికుడు లెనిన్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో అందరూ పయనించాలని అందుకు అందరం ప్రతిజ్ఞ చేద్దామని చెప్పారు. సభలో అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. సభా ప్రారంభంలో ఆయన చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి బృందం లెనిన్‌పై గేయాలను ఆలపించారు. కొల్లిపర సిపిఐ కార్యదర్శి బాలస్వామి లెనిన్ వేషధారణతో ప్రేక్షకులను మెప్పించారు. చిరంజీవి గగనశ్రీ బృందం జానపద నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో శ్రీదేవి, విజయలక్ష్మి, శాంతి, స్వప్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India

పెరవలి బ్రాంచి
పెరవలి గ్రామం, వేమూరు మండలం, బాపట్ల జిల్లా-522261. ఫోన్: 8356804161.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణములు తీసుకొని ఉన్నారు. ఎన్ని నోటీసులు పంపినను ఋణము చెల్లించని కారణమున బహిరంగ ప్రకటన జారీ చేయుటమేమనగా, ఈ క్రింది ఖాతాదారుల బంగారు నగలను ది.26-04-2024 శుక్రవారం సాయంత్రం గం॥ 4.15 ని॥ లకు మా బ్రాంచి ఆవరణ యందు బహిరంగ వేలము వేసి వారి పేరున గల బకాయిలకు జమకట్టుకొనబడును. షరతులు 1) వేలములో పాల్గొనదలచిన వారు వారి ఆధార్ & పాన్ కార్డు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీలు సమర్పించవలెను మరియు ధరావత్తు సొమ్ము రూ.5,000/-లు మధ్యాహ్నం 12.00 గం॥లలోపు మాత్రమే జమచేయవలెను. 2) ఎట్టి కారణము చూపకనే వేలం ఆఫర్ తిరస్కరించుటకు గాని, వేలం ఆపివేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారములు కలవు. 3) వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. 4) ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తించును. 5) మీరు తీసుకున్న ఋణము మొత్తము ప్లస్ వడ్డీ మరియు ఇతర ఖర్చులు కలిపి కట్టవలెను.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు	మొత్తం తూకం గ్రాముల్లో
041616540003059	పులిచర్ల సాంబశివరావు, తండ్రి: ఏడుకొండలు, పెరవలి	8.00

తేది: 22-04-2024, ప్రదేశం: పెరవలి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెరవలి బ్రాంచి, బాపట్ల జిల్లా.

CHANGE OF NAME

I, NARALASETTI NIVEDA (Old Name), W/o. NARALASETTI BHASKAR, Resident of Flat No.303, Brindhavan Residency, Opp: Oxford School, 8th Line, Chandramouli Nagar, Guntur, Guntur District - 522007, Andhra Pradesh. I have changed my name as NARALASETTI NIVEDITHA (New Name) W/o. NARALASETTI BHASKAR. Hereafter my name is known as NARALASETTI NIVEDITHA (New Name) W/o. NARALASETTI BHASKAR.

CHANGE OF NAME

I, PUPPALLA SUBBARAO (Old Name), S/o. PUPPALA VENKATESWARLU, Resident of Door No.8-19/1-406, 2/2 Arundhathi Nagar, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as PUPPALA SUBBA RAO (New Name) S/o. PUPPALA VENKATESWARLU. Hereafter my name is known as PUPPALA SUBBA RAO (New Name) S/o. PUPPALA VENKATESWARLU.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్లు అయిన గుంటూరుసిటీ కాపురస్తురాలు, టొర్ల వెంకట సుధీర్ గారి భార్య రాధికాసుధీర్ గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది.27-03-2024న విక్రయ దస్తావేజు నెం.8556/2024 యస్.ఆర్.ఓ. నల్లపాడు ద్వారా కొమ్మినేని సాయికృష్ణ గారి వద్ద నుండి కొనుగోలుచేసి సర్వ సంపూర్ణ హక్కుభుక్తములతో అనుభవించుచున్న ఆస్తి అయి వున్నది. అట్టి ఆస్తికి చెందిన లింకు దస్తావేజులలో ఒక ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం. 2072/1997 యస్.ఆర్.ఓ. గుంటూరు పోయినది, దొరకలేదని తెలిపియున్నారు. కావున పోయిన దస్తావేజుపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని ఎవరికైననూ ఏవిధమైన క్లయిములు, అభ్యంతరములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు ఉన్నచో 15 రోజుల లోపు వ్రాతపూర్వకముగా దిగువ చిరునామాకు తెలియజేయగలరని, గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి ఆక్షేపణలు వగైరాలు లేని ఆస్తిగా పరిగణించబడును.

షెడ్యూలు:గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥,అడవి తక్కెళ్ళపాడు గ్రామపంచాయితీ ఏరియా ప్రస్తుతం జి.ఎం.సి ఏరియాలో చేరిన పెద పలకలూరు గ్రామ డి.నెంబర్ 273/3 ప్లాట్ నెం:2లో చ.గ 224లు స్థలమునకు హద్దులు. తూర్పు: కోలిశెట్టి వెంకట చెంచు లక్ష్మీగారి ప్లాట్ నెం.1 అ.63లు, దక్షిణం: ఇతరుల ఆస్తి, అ.32లు, పడమర: బొల్లేపల్లి రవిశంకర్ గారి ప్లాట్ నెం.3 హద్దు, అ.63లు, ఉత్తరం: అ.30లు వెడల్పు రోడ్డు, అ.32లు.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

నామినేషన్లు సమర్పించిన స్వతంత్ర అభ్యర్థులు

విశాలాంధ్ర-వినుకొండ: జిల్లాలో సోమవారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగాయని 99- వినుకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వరద సుబ్బారావు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా షేక్ బాజీ, ఉస్యల చిన్న కాశయ్య 1సెట్ల నామినేషన్ పత్రాలను వరదా సుబ్బారావుకు అందజేశారు. నామినేషన్ను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించారు.

పదిలో 85.77 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-యడ్లపాడు : సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో పదవ తరగతి విద్యార్థులు 85.77 ఉత్తీర్ణత సాధించినట్లు యడ్లపాడు మండల పరిషత్ పేరిట విడుదలైన ఒక ప్రకటనలో వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు మొత్తం 548 మంది విద్యార్థులు 10 పరీక్షకు హాజరు కాగా 470 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 463 మంది హాజరుగా 387 మంది, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు 85 మంది హాజరుగా 83 మంది ఉత్తీర్ణులై 85.67 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా మండలంలోని లింగరావు పాలెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సయ్యద్ జావెద్ 580 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, 574 మార్కులతో ఇదే పాఠశాలకు చెందిన గాండ్ల సుశాంత్ ద్వితీయ స్థానాన్ని ఆక్రమించారు. జగ్గాపురంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని టి.లక్ష్మీ ప్రియ 568 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

పది ఫలితాల్లో గీతాంజలి విద్యార్థులు సత్తా

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక గీతాంజలి స్కూల్ విద్యార్థులు సోమవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో అద్భుత ప్రదర్శనతో తమ సత్తాను చాటి టౌన్ ఫస్ట్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెళ్ళ కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పది ఫలితాల్లో టౌన్ ఫస్ట్ తమ స్కూల్ విద్యార్థులే సాధిస్తున్నారని సంతోషంగా వ్యక్తం చేశారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. అలాగే బి.వర్షిత 594 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా ఎ.సుధీర్ 593, కె.మణి కౌశిక్ 591, ఎస్.తరుణశ్రీ 588, జి. లహరి 587, షేక్ సుహానా తస్లీమ్ 587, కె.వాసంతి 587టాప్ మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కారాస్పాండంట్ వై ఎల్ కిషోర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొగ్గరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఈపూరు : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలో 80.375 శాతం ఉత్తీర్ణత అయినట్లు ఎంఈఓ జఫ్రూలాఖాన్ తెలిపారు. మండలంలోని బొగ్గరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జీ శ్రీనివాస్ 579 మార్కులతో, ఎస్. సౌమ్య 569 మార్కులతో మండలం ప్రథమ ద్వితీయ స్థానాలను సాధించినట్లు తెలిపారు. ముప్పాళ్ళ జడ్పీ ఉన్నత పాఠశాల 95శాతం ప్రథమ స్థానంలో నిలవగా, ఈపూరు జడ్పీ ఉన్నత పాఠశాల 68శాతం చివరి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ముప్పాళ్ళ గ్రామంలోని ప్రైవేట్ ఉన్నత పాఠశాల శ్రీ విద్యానికేతన్ 592 మార్కులతో సంఘన శ్రీలక్ష్మి, శ్యామల సౌమ్య రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పాఠశాలలో 58 మంది విద్యార్థులకు 43 మంది 500 మార్కులుపైన సాధించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా నిలిచినట్లు పేర్కొన్నారు.

అగ్నికి ఆహుతైన కారు

విశాలాంధ్ర-యడ్లపాడు : బోయ పాలెం గ్రామం వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం సర్వీస్ రోడ్‌లో ప్రయాణిస్తున్న కారు అగ్నికి ఆహుతి అయింది. ప్రమాదాన్ని గమనించిన ప్రయాణీకులు కారులో నుంచి దిగిపోయారు. స్థానికుల సమాచారం మేరకు ముందు తున్న కారును గమనిస్తూ చిలకలూరిపేట నుంచి గుంటూరు వైపు వెళ్తున్న మరొక కారు డివైడర్‌ను ఢీకొనడంతో కారు ముందు భాగం దెబ్బతిన్నది. డ్రైవర్‌కు దెబ్బలు తగలగా వైద్యశాలకు తరలించారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-ఈపూరు : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సీఐ జి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బద్రుపాలెం గ్రామం బస్టాండ్ సెంటర్‌లో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఒంగోలులో పనిచేస్తున్న సీఐ గన్నవరపు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాలివాహన సంఘం ఆధ్వర్యంలో చేసే సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రపాలెం శాలివాహన సంఘ సభ్యులు గుంటూరుకు చెందిన ల్యాబ్ టెక్నీషియన్ నర్సారెడ్డి, పౌర హక్కుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి వినుకొండ పేరయ్య, సీపీఐ నాయకులు సూరే బ్రహ్మయ్య, భద్రపాలెం గ్రామస్తులు, శాలివాహన సంఘ నాయకులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకే పెద్దపీట

విశాలాంధ్ర-గురజాల: రానున్న ఎన్నికల్లో గెలిచిన తరువాత నియోజకవర్గ వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు పెద్దపీఠ వేస్తానని మాజీ ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వేలాది మంది కార్యకర్తల మధ్య నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో యరపతినేని మాట్లాడారు. రానున్న ఎన్నికలు కాసు మహేష్ రెడ్డి అహంకారానికి తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవానికి మధ్య జరిగే ఎన్నికలు అని నియోజకవర్గ ప్రజలందరూ కచ్చితంగా ఏకతాటిపైకి వచ్చి అందరూ ఏకమై కాసు మహేష్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గడచిన 5 సంవత్సరాలు జరిగిన అవమానాలు, అధికార పార్టీ పెట్టిన ఇబ్బందులకు మే 13వ తేదీన బదులు తీర్చుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. గతంలో 10సంవత్సరాలు జంగా కృష్ణమూర్తి ఎమ్మెల్యేగా ఉన్న, 15సంవత్సరాలు యరపతినేని ఎమ్మెల్యేగా ఉన్న ఎక్కడా ఫ్యాక్షన్ రాజకీయాలు చేయలేదని, కానీ కాసు మహేష్ రెడ్డి ఎమ్మెల్యేగా గురజాలను తన సొంతం అనుకోని కనీసం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్సీ అయిన జంగా కృష్ణమూర్తిని తన సొంత గ్రామంలో కార్యకర్తల సమావేశం పెట్టేందుకు అనుమతి ఇవ్వకపోవడం కాసు అహంకారానికి నిదర్శనం అని యరపతినేని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, యరపతినేని నిఖిల్, యరపతినేని మహేష్, ప్రముఖ వైద్యులు, టీడీపీ సీనియర్ నాయకుడు డా. చల్లగుండ్ల శ్రీనివాస్, డా. ఉన్నం మల్లికార్జునరావు, సీనియర్ నాయకుడు పులుకూరి కాంతారావు, గురజాల పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, వైద్యురాలు వరలక్ష్మి, గడిపూడి చెన్నయ్య, జనసేన నేతలు కటికం అంకారావు, బడిదల శ్రీనివాసరావు, బిజెపి నాయకులు శశి కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

యాదవుల హత్యలపై ప్రశ్నించని అనిల్ : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: పల్నాడు జిల్లాలో వరసబెట్టి జరుగుతున్న యాదవుల హత్యలపై ప్రశ్నించని అనిల్ కుమార్ యాదవ్ ఇక ఈ ప్రాంతానికి, సొంత సామాజిక వర్గానికి ఏం చేస్తాడని కూటమి వినుకొండ అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో నడివీధిలో చంద్రయ్య దారుణ హత్యోదంతానికి ఆర్నెళ్ల తిరగకముందే యాదవ సామాజిక వర్గానికి చెందిన జల్లయ్యను అదే వైకాపా మూకలు హత్యచేశాయని, వాటిపై అనిల్ ఎందుకు స్పందించరని నిలదీశారు. సోమవారం వినుకొండ మార్కాపురం రోడ్‌లోని సంత(గొర్రెల మండీ)లో జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు యాదవులు మేక పిల్లను అందజేశారు. అనంతరం జీవీ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో బీసీలు, మరీ ముఖ్యంగా యాదవులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే బొల్లా ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. వరికపూడిశెల ప్రాజెక్టుకు రూపాయి తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. రూ.2-3 కోట్లతో ఎస్‌సీ కాలనీలో బీసీ భవన్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం కోసం రెండు ఓట్లు సైకిల్‌పై వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ. ఎమ్మెల్యే బొల్లా అహంకారంతో నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నారని.. అదే విధంగా మన ఇళ్లలో పిల్లలు మాట్లాడితే ఊరుకుంటామా? అని ప్రశ్నించారు. తాము చేసిన అభివృద్ధి, బొల్లా చేసిన అన్యాయాలు గురించి చెబుతున్నాం తప్ప ఎక్కడా బూతులు మాట్లాడటం లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ పథకం కూడా ఆగదన్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత ఆయనతో మాట్లాడి చెక్‌పోస్ట్ సెస్‌ను రద్దు చేసేలా చర్యలు తీసుకుంటామని మక్కెన అన్నారు.

అట్టహాసంగా కావటి నామినేషన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : వైసీపీ చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కావటి శివనాగ మనోహర్ నాయుడు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ఉదయం తన తల్లిదండ్రులైన కావటి శివశంకర్, సుజాత ధనలక్ష్మి దంపతుల కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం శివాలయంలో స్వామిని దర్శించుకుని నామినేషన్‌కు బయలుదేరారు. తొలుత పట్టణంలోని బ్యాంక్‌కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద మహిళలు హారతులిచ్చి దిష్టితీశారు. తర్వాత ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు విడదల గోపీనాథ్, మైనార్టీ నాయకులు షేక్ జాన్‌సైదా, ఇతర ముఖ్యనేతలతో కలిసి ప్రత్యేక వాహనంపై ఎక్కి అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు. దారిపొడువున అభిమానులు క్రేన్‌ల సాయంతో భారీ గజమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరి, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాల్‌పురం రాము, డైమండ్ బాబు కావటికి స్వాగతం పలికారు. చిలకలూరిపేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నారదమునికి 10.45కు కావటి శివనాగ మనోహర్‌నాయుడు తమ నామినేషన్ పత్రాలను నేతలతో కలిసి సమర్పించారు.

వైభవంగా పిన్నెల్లి నామినేషన్

విశాలాంధ్ర-మాచర్ల: వేలాది మంది కార్యకర్తల నడుమ సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం పీఆర్కే మాట్లాడుతూ సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. సీఎం జగన్ పేదల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. చంద్రబాబు పాలనలో హామీలు ప్రకటనలకే పరిమితమయ్యా యని అమలుకు నోచుకోలేదన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించడం కేవలం జగన్ పాలనలోనే సాధ్యమన్నారు. తనను ఐదోసారి ఎమ్మెల్యేగా విజయానికి ప్రజలంతా ఓటు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. శ్రీశైలం రోడ్డు ఆంజనేయస్వామి దేవాలయం నుంచి భారీ ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, ఆ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస శర్మ, యనమల మురళీధర్ రెడ్డి, సాయి మార్కొండారెడ్డి, మేరాజోత్ హనుమంతు నాయక్, తురకా కిషోర్, పోలా శ్రీనివా సరావు, బోయ రఘురామిరెడ్డి, ఎరబోతుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యరపతినేని నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-గురజాల: గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు వరుసగా 7వ సారి నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమణ కాంత్ రెడ్డికి యరపతినేని నామినేషన్ పత్రాలు అందజేశారు. అదే విధంగా సోమవారం అఖిల భారతీయ జనసంఘ్ అభ్యర్థి నీరుమళ్ళ శ్రీనివాసరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి తరుపున ఆ పార్టీ ప్రతినిధులు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు.

పొట్టకూటి కోసం వచ్చిన వారిపై దాడి హేయం

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఉమ్మడి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఎన్నికల ప్రచార రథంలో కళా ప్రదర్శన చేస్తున్న కళాకారులపై వైసీపీ ముకల దాడి హేయమైన చర్య అని జిల్లా టిడిపి కార్యదర్శి ఆర్తి మల్ల రమేష్ అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో కళా ప్రదర్శన చేస్తున్న కళాకారులపై విచక్షణారహితంగా దాడి చేసి వాహనాన్ని ధ్వంసం చేసిన వైసిపి అరాచకాన్ని ఎన్నికల కమిషనర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గల్లా బాబురావు బెల్లంకొండ రాం గోపాల్రావు జన సేన జనసేన పార్టీ అధ్యక్షులు మల్లెల చలపతిరావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ముంతాజు నియోజకవర్గ మహిళా అధికార ప్రతినిధి కల్పన, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి బుల్లిబాబు పాడిబండ్ల బాలయ్య అజుముల్ల పాల్గొన్నారు.

మండల స్థాయిలో ఏపీ మోడల్ స్కూల్ ప్రతిభ

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 89.80 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికార్లు సోమవారం తెలిపారు. మండలంలో వి.రెడ్డిపాలెం ఏపి మోడల్ స్కూల్‌కు చెందిన డి.వెంకట దీపిక 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. అదేవిధంగా ఆ పాఠశాలకు చెందిన ఎం.భవ్యశ్రీ 582 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, సీహెచ్. వెంకట అవినాష్ 580 మార్కులు సాధించి మండల స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారని అన్నారు. వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్‌లో 83 మంది విద్యార్థులకు గాను 83 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై నూరు శాతం ఉత్తీర్ణత సాధించటం జరిగిందని, మండలంలో బుచ్చిపాపన్న పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4గురు విద్యార్థులకు 3 విద్యార్థులు ఉత్తీర్ణులై 75శాతం ఉత్తీర్ణత, సంతగుడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 55 మందికి గాను 43మంది ఉత్తీర్ణులై 78.18 శాతం ఉత్తీర్ణత, సంతగుడిపాడు కెజిబివి స్కూల్‌లో 35 మందికి 35 మంది ఉత్తీర్ణులై నూరు శాతం ఉత్తీర్ణత, వి.రెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 93మందికి 83 మంది ఉత్తీ ర్ణులై 89.25 శాతం ఉత్తీర్ణత, కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14మందికి 12మంది ఉత్తీర్ణులై 85.71శాతం ఉత్తీర్ణత, రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 41 మందికి 33మంది ఉత్తీర్ణులై 80.49శాతం ఉత్తీర్ణత, గోగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 28మందికి 25 మంది ఉత్తీర్ణులై 89.29శాతం ఉత్తీర్ణత సాధించా రని అన్నారు. మండలంలో మొత్తం 353మంది విద్యార్థులకు గాను 317 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారని అన్నారు. మండలంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలిపార్ను

భారీ జన సందోహం మధ్య కన్నా నామినేషన్

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎన్‌డిఎ అభ్యర్థిగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ భారీ జనసందోహం మధ్య సత్తెనపల్లి తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి రెండు సెట్ల నామ పత్రాలను సమర్పించారు. నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు, నియోజకవర్గ పరిశీలకులు వెంటరాగా అయన నామినేషన్ పత్రాలను అందజేశారు. మొదటగా రఘురాం నగర్‌లోని తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా రూపొం దించిన ప్రచార రథంలో కన్నా భారీ ప్రదర్శన నిర్వహించారు. నామినేషన్ అనంతరం కన్నా లక్ష్మి నారాయణ మీడియాతో మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో విజయవంతంగా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశానన్నారు.

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-వినుకొండ: అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆ పార్టీ రెండవ అభ్యర్థిగా ఆయన తనయుడు గిరిబాబు కూడా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి సుబ్బారావు నామినేషన్ పత్రాలను క్షుణంగా పరిశీలించి, నామినేషన్ పత్రాలను స్వీకరించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా హాజరయ్యారు. అభ్యర్థి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రత్యేక వాహనంపై ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం వైసీపీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో నియోజకవర్గాన్ని పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, దశాబ్దాల కాలంగా పట్టణంలో తాగునీటి సమస్య ఉండేదని తాను వచ్చిన ఆరు మాసాల్లోనే తాగునీటి సమస్య పరిష్కరించి పుష్కలంగా తాగునీరు సరఫరా చేస్తూ వాటర్ ట్యాంకర్లకు, పీపాలకు ఫుల్ స్టాప్ పెట్టించారన్నారు. ప్రస్తుతం సింగర్ చెరువులో నీరు పుష్కలంగా ఉందన్నారు. ఇక పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించి ప్రజలకు వాహనదారులకు సౌకర్యం కల్పించానన్నారు. అలాగే కొండపై వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయం వద్దకు ఘాట్ రోడ్డు నిర్మాణం దాదాపు పూర్తయిందని. అసంపూర్తిగా ఉన్న కొన్ని అభివృద్ధి పనులు వెంటనే పూర్తి కావాలంటే. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను పార్లమెంటు అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్ గెలిపించి మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

టీడీపీ కార్యకర్తలకు గాయాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: పెదకూరపాడు వైసీపీ రౌడీ మూకల దాడిలో పెద్దమక్కెన తెలుగుదేశం కార్యకర్తలు గాయపడ్డారని బాధితులకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం రూరల్ మండలం పెద్దమక్కెన గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కన్నా నామినేషన్ సందర్భంగా గ్రామం పక్కన ఉన్న పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ కొట్టించుకున్న సందర్భంలో పెద్దకూరపాడు కు చెందిన వైసిపి రౌడీ మూకలు పక్కా ప్రణాళికతో వాగ్వాదం పెట్టుకొని దాడి చేశారన్నారు. దాడి చేసిన రౌడీ మూకలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కన్నా డిమాండ్ చేసారు. తెలుగుదేశం కార్యకర్తలని కర్రలతో రాళ్లతో దాడి చేసి వారిని తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వారిని సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కన్నా పరామర్శించారు. ఘటనకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.

టీడీపీ గెలుపు ప్రగతికి మలుపు

విశాలాంధ్ర-రెంటచింతల: రానున్న ఎన్నికల్లో టీడీపీ కూటమికి అధికారం కట్టబెట్ట డానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టీడీపీ గెలుపుతో రాష్ట్ర ప్రగతి మలుపు తిరుగుతుందని పల్లె పల్లెనా తెదేపా జెండా ఎగరేద్దాం అని మాచర్ల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో పర్యటించిన ఆయనకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ తోనే అభివృద్ధి సాధ్యమని, ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. బ్రహ్మా రెడ్డి సమక్షంలో గ్రామ సర్పంచ్ గొట్టం ప్రమీల, భర్త గురవారెడ్డి, గొట్టం సుబ్బారెడ్డి, నాసరరెడ్డి తదితరులు తమ వర్గీయులతో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, దండే శివయ్య, బోడపాటి రామకృష్ణ, గొంటు సుమంత్ రెడ్డి, రాజారెడ్డి, లక్ష్మారెడ్డి, కాయితి రవి, కనకయ్య, ఆరికట్ల సతీష్ రెడ్డి ఉన్నారు.

యువతకు ద్రోహం చేసిన వైసీపీని సాగనంపాలి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వానికి పాడె కట్టబోతోంది నిరుద్యోగులు, యువతే అని టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. ఉద్యోగాల నుంచి ఉపాధి వరకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయని ద్రోహమే అందుకు కారణమన్నారాయన. డిగ్రీలు, పీజీలు చేసిన ఉపాధిలేక, కుటుంబం తలెత్తుకోలేక అయిదేళ్లు వారు అనుభవిస్తున్న బాధ మొత్తానికి పోలింగ్ రోజు యువత జగన్‌కు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సోమవారం వినుకొండ పట్టణం 20వ వార్డుకు చెందిన వైసీపీ యువత పెద్దసంఖ్యలో తెలుగుదేశంలో చేరారు. గత ఎన్నికల్లో బొల్లాని నమ్ముకుని ఓటేస్తే వినుకొండకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని వారు విమర్శించారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఉద్యోగ అవకాశాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో అంతగా నష్టపోబట్టే ప్రతీ యువకుడు తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. పార్టీలో చేరిన యువత అందరికీ భరోసా ఇచ్చిన జీవీ రాబోయే రోజుల్లో 20 లక్షల ఉద్యోగాలివ్వడమే లక్ష్యంగా పనిచేస్తామని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని పేర్కొన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే కేజీ నుంచి పీజీ వరకు విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం బాగుపడుతుందని, పోలవరం, అమరావతి నిర్మాణాలు పూర్తవుతాయని అన్నారు. వినుకొండ శాశ్వత తాగునీటి పథకం కూడా పూర్తి అవుతుందని ఆయన తెలిపారు.

తుమ్మకోటలో మహిళ హత్య

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని తుమ్మకోటలో సోమవారం తెల్లవారుజామున ఓ వివాహిత కుంకులగుంట భారతి(40) హత్యకు గురైంది. పోలీసుల వివరాలిలా ఉన్నాయి. జీవనోపాధి కోసం తుమ్మకోటకు చెందిన కుంకులగుంట శివ కుటుంబీకులు నర్సరావుపేటకు పదేళ్ల క్రితం వెళ్లారు. తుమ్మకోటకు చెందిన లింగా చిన మాధవరావు కుటుంబంలో జరిగిన వివాహానికి శనివారం వచ్చారు. రాత్రి పది గంటల సమయంలో పెళ్లింటి నుంచి శివ-రాజ్య భారతి పిల్లలు పక్క బజారులో ఉన్న అత్తమ్మ అన్నపూర్ణమ్మ ఇంటికి వెళ్లారు. వీధిలో మంచం వేసుకుని నిద్రించారు. భారతితోపాటు పలువురు బంధువులు మంచాలు వేసుకొని బజారులోనే నిద్రించారు. ఒంటి గంట సమయంలో కుమార్తె లక్ష్మి తల్లి భారతిని నిద్రలేపింది. ఇంట్లోకి రమ్మని పిలిచింది. రాకుండా బజారులోనే నిద్రించింది. తెల్లవారుజామున సుమారు ఐదు గంటల సమయంలో బంధువులు నిద్రలేచి చూడగా భారతి(40) ముఖం ఛిద్రమై ఉంది. వ్యవసాయ పనిముట్టు నాగలి కర్రతో తలపై బలంగా కొట్టటంతో మృతిచెందినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. పోలీసు కుక్కలను పిలిపించారు. కొత్త గంగరాజుపల్లె వైపు అంతకులు పోయినట్లు కుక్కలు చూపాయి. భారతికి కుమారుడు మధు, కుమార్తె శ్రీలక్ష్మి సంతానంగా ఉన్నారు. ఘటనా స్థలాన్ని గురజాల డీఎస్పీ పల్లపురాజు, కారంపూడి సీఐ చిన మల్లయ్య పరిశీలించారు. భర్త కుంకులగుంట శివ ఫిర్యాదు మేరకు ఎస్సై కేవీ నారాయణరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గురజాల ప్రభుత్వ వైద్యశాలలో శవపంచనామ అనంతరం భారతి మృతదేహాన్ని కుటుంబీకులకు అందజేశారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-శావల్యాపురం : పదో తరగతి పరీక్ష ఫలితాలు సోమవారం విడుదల కావడంతో మండలంలోని పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 91.9 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు తెలిపారు. మండల వ్యాప్తంగా అన్నీ పాఠశాలలో 260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 239 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. వేల్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పొత్తూరి భువన సాయి సుభాష్ 588 మార్కులు సాధించి మండలంలో ప్రథమ, పల్నాడు జిల్లా జడ్పీ పాఠశాలలో ద్వీతీయ స్థానం సాధించాడు. అదే పాఠశాలకు చెందిన మానం హేమంత్ సాయి కృష్ణ 587 మార్కులతో మండలంలో ద్వితీయ, పల్నాడు జిల్లా జడ్పీ పాఠశాలలో తృతీయ స్థానంలో నిలిచాడు. శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన కన్నెదారి కళ్యాణ్ 582 ఉత్తమ మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు. వేల్పూరు జెడ్పీ పాఠశాలలో 64 మందికి గానూ 59 మంది, పోట్లూరు జెడ్పీ పాఠశాలలో 51 మందికి గానూ 49 మంది, శావల్యాపురం జెడ్పీ పాఠశాలలో 87 మందికి గానూ 84 మంది, మతుకుమల్లి జెడ్పీ పాఠశాలలో 21కి గానూ 18 మంది, కారుమంచి జెడ్పీ పాఠశాలలో 37 మందికి గానూ 29 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

పదిలో మెరిసిన విద్యా కుసుమాలు

విశాలాంధ్ర-రెంటచింతల : సోమవారం ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. పేద కుటుంబంలో పుట్టి సరస్వతీపుత్రులుగా నిలిచారు. చదువుపై ఉన్న మక్కువ వారిని ఫలితాల్లో అగ్ర భాగంలో నిలిపింది. ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మండల స్థాయిలో ఫాతిమా విద్యానికేతన్ విద్యార్థినిలు విజయబావుటా ఎగురవేశారు. వారిలో కాసు ఇగ్నీషియస్ రిషిత 590 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలవగా, 587 మార్కులతో కొప్పుల కల్పన, జి.రోసిలు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. 550 మార్కులపైన 15 మంది, 500 పైన 31 మంది, 450 పైన 37 మంది విద్యార్థులు మార్కులు సాధించి పాఠశాల విజయపరంకు బాసటగా నిలిచారు. పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో ఫాతిమా విద్యా నికేతన్ సత్తా చాటింది. కాగా ఆల్ఫోర్స్ స్కూల్ విద్యార్థిని నరమాల పూజల త్రివేణి 588, నరమాల రాలిషా 583, వివేకా స్కూల్ విద్యార్థిని కీర్తి అమూల్య 587 మార్కులతో, వెనిగండ్ల లక్ష్మి 579 మార్కులతో, బాలవికాస్ విద్యార్థిని జి.స్వాతిప్రియ 584, రామకృష్ణ గురుకుల విద్యార్థి పసుపులేటి గోపికృష్ణ 579, గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థి మూడవత్ బంగానిబాబు 520, రెంటాల జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఉప్పల నాగమల్లేశ్వరి 564, తుమ్మకోట జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఆయేషా బేగం 523, కస్తూర్బా విద్యార్థిని బండారు దుర్గా భవాని 540, సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థిని జాస్మిని 569 మార్కులతో ప్రతిభ చూపారు. పదో తరగతి ఫలితాల్లో ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు, ప్రభుత్వ పాఠశాలలు కూడా మెరుగైన ఫలితాలు సాధించటం విశేషం.

నంబూరు శంకరరావు నామినేషన్

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిగా నంబూరు శంకరరావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నిర్వహించిన ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపించింది. మొదట తుళ్లూరు మండలం పెదపరిమిలోని స్వగృహంలో సతీమణి నంబూరు వసంత కుమారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన శంకరరావు.. అక్కడి నుంచి కార్యకర్తలు వేలాదిగా తరలిరాగా ర్యాలీగా బయల్దేరారు. అనంతరం పెదకూరపాడు నాలుగు రోడ్ల జంక్షన్ లో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఈద సాంబిరెడ్డి, బెల్లంకొండ మిరయ్య, మస్తానయ్య, మొగులూరు అనిల్ కుమార్, బి.హనుమంతరావు, చిలుకా చంద్రయ్య, నిమ్మ విజయసాగర్ బాబు, నియోజక నేతలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే విధ్వంసాలు : భాష్యం ప్రవీణ్

విశాలాంధ్ర-బెల్లంకొండ: తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే వైసిపి వారు విధ్వంసాలు సృష్టిస్తున్నారని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో గత రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు టిడిపి పార్టీ కార్యాలయాన్ని తగలబెట్టడంతో సోమవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. అనంతరం పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి టిడిపి కుటుంబ సభ్యులైన మహిళలు ఎన్నికల ప్రచారానికి వస్తుంటే మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇందుకు నిదర్శనం కందిపాడు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న మహిళలకు అడ్డంగా డీజే సౌండ్స్‌తో వైసిపి పార్టీ ప్రచార రథం పెట్టి ప్రచారాన్ని ఆపి గొడవలకు దిగటం, అదేవిధంగా గత రాత్రి లావు శ్రీకృష్ణదేవరాయలు సోదరి రాణి రుద్రమదేవి ఎన్నికల ప్రచారం నాగిరెడ్డి పాలెంలో నిర్వహిస్తుండగా ఒక్కసారిగా వైసీపీ ప్రచార రథాలు మూకుమ్మడిగా తీసుకువచ్చి ఒక రకమైన విధ్వంసాన్ని సృష్టించి టిడిపి వారి ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయటం వైసీపీ నాయకులకు ఎంతవరకు సమంజసమనీ ప్రశ్నించారు. ప్రజలందరూ గమనించి టీడీపీకి ఓటు వేసి వైసీపీని ఓడించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బీసీలంతా ఏకమై కూటమి అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-వినుకొండ: ప్రస్తుత ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను, బీసీలంతా ఏకమై ఎన్డీఏ కూటమిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు పేద వర్గాలకు అండగా నిలిచేది టిడిపి మాత్రమేనని, ముఖ్యమంత్రిగా చంద్రబాబుని, వినుకొండలో అసెంబ్లీ అభ్యర్థిగా జీవి ఆంజనేయులను, పార్లమెంటు అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయల్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. గత ఎన్నికలలో ఒక్కసారి తనను గెలిపించండి అంటూ జగన్మోహన్ రెడ్డి బీసీలను మోసం చేశారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే గతంలో మాదిరిగా సంక్షేమ పథకాలన్నీ అందుతాయన్నారు.

అసెంబ్లీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిని గెలిపించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీసీలంతా మద్దతు ఇవ్వడం శుభపరిణామం అన్నారు. జగన్మోహన్ రెడ్డి అసత్య ప్రచారాలతో నాలుగేళ్లుగా బీసీలను వంచించారన్నారు. తన్నీరు ఆంజనేయులు మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి వల్ల బీసీలు ఎంతో మోసపోయారని, అమరావతి రాజధాని ఏర్పడలేదు. ఈ సమావేశంలో బీసీ పెద్దలు ఏ నాగమల్లేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, బి శ్రీనివాసరావు, ఎల్ మురళి, పి. సైదారావు, న్యాయవాది సిద్దయ్య, మురళి యాదవ్ పాల్గొన్నారు.